# మినీ మార్కెట్‌యార్డు అంతేనా..?



**పోరుమామిళ్ల-నవభూమి** మినీ మార్కెడ్‌యార్డు భవనం పూర్తికాదు.. రైతుల కష్టాలు తీరవు. పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బికోడూరు మండలాల రైతాంగానికి వారు పండించిన పంటలకు ధరలు వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పుల్లీడు సమీపంలో మినీ మార్కెట్‌యార్డుగోడౌనకు స్థలం కేటాయించి నిధు లు మంజూరు చేసింది. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ప్రభుత్వం మారడంతో వైసీపీ హయాంలో దాదాపు రూ.3కోట్లు టెండర్లు పిలిచి నిర్మాణం చేపట్టినా మూ డేళ్లవుతున్నా పూర్తికాక కంపచెట్లు నడుమ నిరుపయోగంగా అర్ధాంతరంగా ఆగిపోయింది. గత పాలకులు సకాలంలో బిల్లులు చేయకపోవడం వల్లే సమస్య వచ్చిందని రైతులు వాపోతున్నారు. పోరుమామిళ్ల మండలంలోని పుల్లీడు సమీపంలో ఐదు ఎకరాల స్థలంలో మినీ మార్కెట్ యార్డు గోడౌనల నిర్మాణం ఒక్కోటి రూ.కోటి40లక్షలతో శ్రీకారంచుట్టారు. ఈ గోడౌన పూర్తయి తే ఒక్కో గోడౌనలో రెండువేల టన్నులు రైతులు పండించిన ధాన్యం కానీ పంటలు కానీ నిల్వ ఉంచుకునేందుకు వీలు ఉంటుంది. అంతేకాక వీటి నిర్వహణకు ఆఫీసు రూం, చుట్టూ ప్రహరీ నిర్మాణానికి కూడా నిధులు కేటాయించారు. కానీ అది దాదాపు 50 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా రెండు గోడౌన్లకు సంబంధించి కాంక్రీటు వేసి గోడౌన్లపై రేకులు ఏర్పా టు చేసి పరికరాలు అమర్చాల్సి ఉంది. కానీ బిల్లులు రాకపోవడం, ప్రభు త్వాలు మారడంతో పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనేలా ఉంది.. ఈ మార్కెట్ గోడౌను పూర్తయితే పోరుమామిళ్ల ప్రాంత రైతులు 35 కిలోమీటర్లు బద్వేలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. అంతేకాక ఈ ప్రాంతంలో ఎక్కువగా క్రాసింగ్‌పంటలు కూడా సాగు చేస్తారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యదర్శిగా సాయి మనోజ్



**దెందులూరు ఏప్రిల్ 3 నవభూమి :**నాయి బ్రాహ్మణ సేవా సంఘం బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకులు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పరిటాల వీర వెంకట ప్రసాద్ ( కొండ స్వామి) అన్నారు.పోతునూరు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కల్పగిరి సాయి మనోజ్ ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పరిటాల వీర వెంకట ప్రసాద్ (కొండ స్వామి). జిల్లా అధ్యక్షులు కొప్పర్తి వెంకటేశ్వరరావు.రాష్ట్ర కార్యదర్శి నాగరాజు. లంక రత్నాకర్ లు సాయి మనోజ్ కు నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు సాయి మనోజును అభినందించారు.

## దోసపాడులో ఘనంగా గంగానమ్మ మొదటి వార్షికోత్సవ వేడుకలు

**భోజనశాలను ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని**

**శ్రీ కృష్ణ కమిటీ ఆధ్వర్యంలో చింతమనేని ప్రభాకర్‌కు ఘన సన్మానం**







**దెందులూరు ఏప్రిల్ 3 నవభూమి :**దెందులూరు మండలం దోసపాడు గ్రామంలో ఉన్న గ్రామ దేవత శ్రీ గంగానమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనులు పండుగ జరిగాయి. గంగానమ్మ తల్లికి శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించిన పూజలు నిర్వహించారు శ్రీ గంగానమ్మ ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాప్ శ్రీరామ చర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.అమ్మవారిని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ గంగానమ్మ ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన భోజనశాలను దోసపాడు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు దెందులూరు డీసీ చైర్మన్ ఆత్తూలూరి చంద్రశేఖర్.గ్రామ సర్పంచ్ గొరింక యేసు మణీ.యేసొబు. మేడూరి వెంకటేశ్వరరావు .ఆత్తూలూరి శ్రీనివాసరావు.బొల్లె రాము లతో పాటు కలిసి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ భోజనశాల ను ప్రారంభించారు దోసపాడు శ్రీకృష్ణ గంగానమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చింతమనేని ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు. పోతునూరు టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. టిడిపి నాయకులు శ్రీకృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఎల్‌సిసి సినిమా 25న విడుదల

**ఏఎల్ సిసి సినిమాని ప్రతిఒక్కరు కుటుంబ సమేతంగా చూసి.. విజయవంతం చేయాలి**



**నెల్లూరు,ఏప్రిల్ 3,(నవభూమి)::** ఆసక్తికరమైన కథనంతో ఏఎల్ సిసి సినిమా ఏప్రిల్ 25వ తేదీన విడుదల అవుతుందని.. ప్రతిఒక్కరూ కుటుంబ సమేతంగా ఏఎల్ సిసి సినిమాని చూసి విజయవంతం చేయాలని ఏ ఎల్ సిసి సినిమా నిర్మాత నిర్మాత లేలీధర్ రావు కోలా కోరారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏఎల్ సిసి సినిమా ఏప్రిల్ 25వ తేదీన విడుదలయ్యే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఎల్ సిసి సినిమా నిర్మాత నిర్మాత లేలీధర్ రావు కోలా మాట్లాడుతూ తిరుపతి,తలకోన,తూపిలిపాలెం, రామోజీ ఫిలిం సిటీ,పలు ప్రాంతాలలో ఏఎల్ సిసి సినిమాని చిత్రీకరించడం జరిగిందన్నారు.(ఓ యూనివర్సల్ బ్యాచిలర్) ఈ సినిమాలో హీరోగా జెపి నవీన్,హీరోయిన్ గా శ్రావణి శెట్టి ఈ సినిమాలో పాత్ర పోషించారన్నారు.జూలై 2024 వ సంవత్సరంలో మొదలై.. 2025వ సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రేక్షకులకు ముందుకు ఈ సినిమా రాబోతుందన్నారు.ఈ సినిమా చూసే ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా,ఆనందంగా గడుపుతారని.. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ఈ సినిమాను చూసి.. విజయవంతం చేసి... ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎల్ సిసి సినిమా నటులు కుమారస్వామి, చంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### 12 నుండి 16వ తేదీ వరకు

## శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు





**దెందులూరు ఏప్రియల్ 3 నవభూమి :**రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన అమ్మలగన్న అమ్మగా పేరుపొందిన పెదవేగి మండలం రాట్నాలగుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ వారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలకు ఆలయ కార్యనిర్వహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లు 12వ తేదీన ఉదయం 4:30కు హస్తా నక్షత్ర యుక్త కుంభ లగ్నం నందు శ్రీ రాట్నాలమ్మ తిరుణాల ఉత్సవములు పాంచాహ్నిక దీక్షతో శ్రీ మన్నే శ్రీనివాసరావు శ్రీమతి శివ పార్వతి దంపతులచే కలిసస్థాపన గావించి అత్యంత వైభవంగా అమ్మవారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఎంపీ మహేష్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని శ్రీ రాట్నాలమ్మ ఆలయ ఈవో కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. 13వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలోనూ అలంకరణ ఉంటుందని ఆదివారం రాత్రి సినీ నటులు భానుచందర్ శ్రీ సాయి కిరణ్ పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీ సోమవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం చేయడం జరుగుతుందని సోమవారం రాత్రి సుప్రీం ఆర్కెస్ట్రా వారిచే సినీ మ్యూజికల్ నైట్ ను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. జయవారం శ్రీ కనకదుర్గ దేవి అవతారంలో దర్శనమిస్తుందని ఉదయం 8 గంటల నుండి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రాత్రి సినీ సింగర్ ఉమా నేహా కాంబినేషన్లో రాక్ స్టార్ ఈవెంట్ వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ బుధవారం రాజరాజేశ్వరి దేవి అలంకరణములో అమ్మవారు ఉంటుందని బుధవారం శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉదయం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనిరాత్రి శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి వారిచే సత్య హరిచంద్ర నాటకం నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహక అధికారి నెల్లూరు సతీష్ కుమార్. మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మన్నే శ్రీనివాసరావు చైర్మన్. పామర్తి నాగమణి భూషణం. బొద్దు నాగప్రసాద్ దుర్గం చిట్టియ్య, విడుదల విజయలక్ష్మి రామచంద్రరావు. గడ్డం వాసుదేవరావు. ఉప్పలపాడు విజయలక్ష్మి గోపి కిషోర్. అంగిరేకుల శ్యామల నాగేశ్వరరావు. కరెండ్ల సత్యనారాయణ. మల్లెంపల్లి నాగ తిరుపతమ్మ సత్యనారాయణ. మెనుగు సత్యనారాయణ.పెద్దిశెట్టి గంగా రాజు.పామర్తి శ్రీనివాసరావు లు సభ్యులు తెలిపారు.

### లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను

# సాధించేందుకు కృషి చేయాలి

◆ **జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, ఏప్రిల్ 03 నవ భూమి :**లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలనుసాధించేందుకు కృషి చేయాలని,జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. గురువారం స్థానికఅనంతపురం డిఎంహెచ్వో కార్యాలయంలోని డి ఎం అండ్ హెచ్ ఓ ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ , డిసిహెచ్ఎస్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం,ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్‌లు మరియు సీ హెచ్ సీ లు పి హెచ్ సీ లుమెడికల్ ఆఫీసర్లు తో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క ఉద్దేశం అందరికీ అందుబాటులో సరసమైన మరియు నాణ్యత మైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ ప్రోగ్రాంను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఎన్ క్యూ ఏ పినందు కాయకల్ప, లక్ష్య, స్వచ్ఛ స్వస్త్ సర్వత్ర, మేరా హాస్పిటల్ ఆరోగ్య వ్యవస్థల్లో నాణ్యత ను నిర్ధారించడం, ఆరోగ్య వ్యవస్థల అంతట బెంచ్ మార్కులనురూపొందించడానికి ఉపయోగపడే సూచనలు అందిస్తుందని తెలిపారు.జిల్లాస్థాయి క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ మీటింగ్ ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి గురువారం నిర్వహించాలని అన్నారు. ఎన్ హెచ్ ఎం హెచ్ ఆర్ ఖాళీల జాబితా మరియు జనరల్ సెక్షన్ ఖాళీల జాబితా నివేదికలు తయారు చేయాలని, అలాగే మెడికల్ సూపరింటెండెంట్లు %డ% మెడికల్ ఆఫీసర్లకు ఎన్ క్యూఓరియంటేషన్ ప్రోగ్రాం నందు వచ్చే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అనంత అభ్యాస్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి జి హెచ్ అనంతపురం నందు లక్ష్య , ముస్కాన్ సర్టిఫికెట్ల ను పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈ సర్టిఫికెట్లుసాధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ఆదేశించారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసికం లో లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు తయారుచేయాలన్నారు.ఆసుపత్రుల పరికరాలు,సౌకర్యాల వారీగా హెచ్డి ఎస్ ఫండ్ వినియోగం జరిగే విధంగా చూడాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్ట్రుమెంట్స్ %డ% ఎక్విప్‌మెంట్స్, అన్ని హాస్పిటల్స్ కోసం ఎన్ క్యూ ఏ ఎస్ అనాలిసిస్ చేయాలన్నారు. నాణ్యమైన ధృవీకరణ పత్రాలు పొందడానికి వైద్యాధికారులు, సూపరింటెండెంట్, క్వాలిటీ కమిటీలు ఆరోగ్య సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, శిక్షణ ఇచ్చేందుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని, జిల్లా నాణ్యత బృందానికి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వాహన ఇతరత్రా సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 8న జరగబోయే కార్యక్రమంలో ఎన్ క్యూ ఏ ఎస్ కింద ధృవీకరించబడిన 13 సౌకర్యాల కోసం ఎన్ క్యూ ఏ ఎస్సర్టిఫికేట్‌లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన కంప్లైంట్లను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందని, కళ్యాణదుర్గం సంబంధించిన సమస్యను జనవరి 28 మాసంలో పంపడం జరిగిందని, గుంతకల్లు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య ఉందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై మండిపడ్డారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో,సిబ్బంది అందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. ఇలాంటి అలసత్వం వహించిన గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు. జిల్లాలో పని చేసినంత కాలం క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు ఎక్కువ సర్టిఫికెట్లు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ఆ నంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి ఐ ఎస్ ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్ ను డి ఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి కి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఈ బి దేవి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, జి జి హెచ్ ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీ ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, సీ హెచ్ సీ లు పీ హెచ్ సీ లు మెడికల్ అధికారులు, తదితరసిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్**




**అనంతపురం, ఏప్రిల్ 03 : నవభూమి :**ప్రభుత్వం 117 జీవోను ఉపసంహరించుకున్న నేపథ్యంలో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై పూర్తిస్థాయి సమీక్షను జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో రేపటిలోగా పాఠశాలలను ఖరారు చేయాలని సూచించారు. ఇప్పటికే 93 శాతం పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ ప్రక్రియలో ఎంఈవోలు విద్యాశాఖ అధికారులు చక్కగా పనిచేశారని అభినందించారు. మిగిలిన ఏడు శాతం పూర్తికాని పాఠశాలల విషయంలో స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించి సామరస్యంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, ఎంఈఓలతో సమీక్ష నిర్వహించగా, అంగన్వాడీలలో చదువుతున్న ప్రీ ప్రైమరీ 1, ప్రీ ప్రైమరీ 2 పిల్లలు ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటో తరగతిలో చేరేలాగా సమన్వయ పరచుకొని తల్లిదండ్రులను ప్రేరేపించి 100 శాతం అడ్మిషన్లు జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శ్రీమతి శైలజ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి, సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.



## ఒమ్మలిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని డప్పుల పోటీ



**మాడుగుల ఏప్రిల్ 3 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఒమ్మలి గ్రామంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా చింతలూరు గ్రామంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ యువజన సేవా సంఘం సహాయ కార్యదర్శి ఎత్తుల పెంటారావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6 గంటల కు కరపత్రాన్ని మహాజన సోషలిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఏలుసూరి ఘాటీలు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాస్ రావు, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ యువజన సేవా సంఘం మాడుగుల మండలం అధ్యక్షులు చెవ్వేటి రవితేజ కరపత్రాన్ని ఆవిష్కరించారు.డప్పు కళాకారులను ప్రోత్సహించడానికి డబ్బులు పోటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి బహుమతి 3,500, రెండవ బహుమతి 2,500 , మూడవ బహుమతి 1500 గా నిర్ణయించారు.కావున డప్పు కళాకారులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎలక రాజేష్, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు, వై.అప్పారావు,వై.భూలెక, వై. కొండలరావు, వై.లక్ష్మీ , వై.చిన్న లక్ష్మి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దోసపాడు గ్రామంలో ఉన్న గంగానమును దర్శించుకున్న తపన చౌదరి





**దెందులూరు ఏప్రిల్ 3 నవ భూమి :**మండలంలోని దోసపాడు గ్రామంలో శ్రీ గంగానమ్మ తల్లి మొదటి వార్షికోత్సవ సందర్భంగా గురువారం దెందులూరు మండలం కావలి గ్రామ ప్రముఖులు తపన స్వచ్ఛంద సంస్థ చైర్మన్ భాజపా రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి శ్రీ గంగానమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు శ్రీ గంగానమ్మ ఆలయ కమిటీ అయిన శ్రీకృష్ణ కమిటీకి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ 25 వేల రూపాయలను శ్రీకృష్ణ కమిటీకి తపన సంస్థల అధినేత శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తపన చౌదరి ని ఘనంగా సన్మానించారు.

## బోరు మరమ్మతుకు గురైందని ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన సర్పంచ్ సంజీవరావు



**మాడుగుల ఏప్రిల్ 3 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఎమ్ .కోడూరు గ్రామంలో మెయిన్ రోడ్ సందాక తాతారావు ఇంటి ముందు బోరు మరమ్మత్తు కు గురైందని బుధవారం సాయంత్రం ఆరు గంటలకి సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి గ్రామస్తులు పిర్యాదు చేయగా , వెంటనే స్పందించి బోరు మెకానికల్ కి ఫోన్ చేసి తెల్లవారేసరికి బోరు బాగు చేయడమైనది.అందుకు ఆ గ్రామస్తులు బోరు మరమ్మత్తు కు గురైందని పిర్యాదు చేసిన వెంటనే స్పందించి బోరు మరమ్మత్తు పనులు చేయించినందుకు సర్పంచ్ సంజీవరావు కు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ పడాల అప్పలనాయుడు పంచాయతీ వార్డ్ నెంబర్ సత్తిబాబు కాలింగ్ గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్య




**అమరావతి, ఏప్రిల్ 3 (నవభూమి)** ఏపీ రాష్ట్రంలోని ముస్లిం విద్యార్థులకు ఇంటర్మీడియట్తో పాటు జేఈఈ, నీట్ కు ఉచిత విద్య అందిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెన్త్ పాసైనవారికి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఇందులో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఎంపిక చేసిన కార్పొరేట్ కళాశాలలో వారు కోరుకున్న కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. దీనికయ్యే ఖర్చును వక్ఫ్ బోర్డు భరించనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం ప్రారంభం కానుంది.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
శుక్రవారం
4,ఏప్రిల్ 2025



## ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు రాక రోగుల ఇక్కట్లు

**జమ్మలమడుగు-నవభూమి :** జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లు విధులకు ఇష్టం వచ్చినప్పుడు వస్తున్నారని మరికొందరు దుమ్మా కొడుతున్నా రని ఆరోపణలున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారని పలువురు వాపోతున్నారు. కాగా బుధవారం ఉదయం 9 గంటలకు డాక్టర్లు విధులకు హాజరుకావాల్సి ఉండగా కొందరు ఉదయం 10 గంటలకుపైగా రాగా మరి కొందరు 11 గంటల మధ్య సమయంలో హాజరయ్యారని రోగులు ఆరోపిస్తున్నారు. మెడికల్ సూపరింటెండెంట్ రఫిక్‌పాషాతోపాటు కొందరు డాక్టర్లు విదులకు ఉదయం 9 గంటలకే వస్తుండడం వలన కొంత ఇబ్బందులు లేకుండా రోగులకు వైద్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ల కోసం రోగులు పడిగాపులు కాసి ఉన్నట్లుండి ఉదయం 10.30 గంటలకు ఇద్దరు డాక్టర్లు రాకతో ఒక్కసారిగా క్యూ కట్టారు. మరికొందరు ఇతర డాక్టర్లకోసం పడిగాపులు కాశారు. కాగా ఈ సమస్యపై సంబందించి ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ రఫిక్‌పాషాను 'ఆంధ్రజ్యోతి' రోగుల సమస్యలు తెలిపి వివరణ కోరగా బుధవారం ఉదయం నుంచి 11 గంటల వరకు ఇద్దరు డాక్టర్లు మాత్రమే పనిచేశారన్నారు. మరో ముగ్గురు సదరం క్యాంపునకు వెళ్లారని, మరికొందరు సెలవులో ఉన్నారన్నారు. డాక్టర్లు లేక రోగులు ఇబ్బంది పడ్డారని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా.. షబ్బీర్ నియామకం



**పొదిలి, ఏప్రిల్ 3 (నవభూమి)** పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా నుంచి ఆయన బుధవారం నియామక పత్రం అందుకున్నారు. సుమారు 25 ఏళు ్లగా న్యాయవాదిగా సేవలం దిస్తు న్నారు. ఉమ్మడి ప్రకాశం , నెల్లూరు జిల్లాలో అందరికీ సుపరిచితులైన షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం కావడం పట్ల పలువురు న్యాయవాదులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు. మూడేళ్లపాటు ఆయన ప్రభుత్వ న్యాయవాదిగా సేవలు అందించనున్నారు. ఇప్పటివరకు పొదిలి ప్రభుత్వ న్యాయవాదిగా ధర్నాసి రామారావు కొనసాగుతున్నారు. ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి , పొదిలి మండల, పట్టణ టిడిపి నాయకులకు షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీలకు సాగు పట్టాలు వెంటనే మంజూరు చేయాలి

### దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్ డిమాండ్



**దెందులూరు. ఏప్రిల్ 3 నవభూమి :**దళిత సేన చింతలపూడి నియోజకవర్గ కార్యాలయం చింతలపూడిలో దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ అధ్యక్షతన జరిగిన దళిత సేన కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల వారు పూర్వం నుండి నేటి వరకు సాగుచేసుకుంటున్న సాగు భూము లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సాగు పట్టాలు మంజూరు చేయాలని సాగు పట్టాలు మంజూరు చేసే విషయంలో గ్రామసభ మరియు పంచాయతీ తీర్మానం తో సంబంధం లేకుండా ఎవరైతే భూమిపై ఉండి సాగు చేసుకుంటున్నారు వారిని గుర్తించి సాగు పట్టాలు మంజూరు చేసి వారు సాగు చేసే భూమిపై వారికి హక్కు కల్పించాలని వారి జీవన ఆధారాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో దళిత సేన చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షురాలు మోనూరి దేవ మాత చింతలపూడి పట్టణ అధ్యక్షులు కార్తీక్ మరియు బట్టువారిగూడెం గ్రామ అధ్యక్షులు నారపాము రాజేష్ ఉపాధ్యక్షులు తాడిగడప భానుప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవనోపాధుల ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేయాలి

### 2025-26 పొదుపు సంఘాల జీవనోపాధి ప్రణాళికలు

### వెలుగు కార్యాలయం ఏపిఓ శ్రీనివాస్ వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 3 (నవభూమి):**పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం స్వయం సహాయక సంఘాల జీవనోపాధుల ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేయాలని ఏపీవో శ్రీనివాసులు సూచించారు.వీవోఏలు,ఎన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.2025-26 సంవత్సరానికిగాను పొదుపు సంఘాల జీవనోపాధి ప్రణాళికల తయారీపై పలు సూచనలు చేశారు.దీనిపై శిక్షణ తరగతులు నాలుగు రోజులు జరుగుతాయన్నారు. కావున మండల కేంద్ర పొదుపు సంఘాల మహిళలు అలాగే మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల పొదుపు సంఘాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రణాళికలు తెలుసుకొని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు,వీఓఏలు అలాగే ఆయా పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంజమ్మ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఏలూరి

**ఇంకొల్లు, ఏప్రిల్ 3 (నవభూమి)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుంచి వెంకట్రావు మాతృమూర్తి అంజమ్మ మృతి చెందిన నేపథ్యంలో గురువారం పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వారి ఇంటికి వెళ్లి గుంజి వెంకట్రావును పరామర్శించారు. అంజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వెంకట్రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, కూటమి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో

# కోటీ 20 లక్షల పనిదినాలు

◆ ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలి ◆ ప్రెస్ మీట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

◆ రూ.375 కోట్లను వేతనాల రూపంలో చెల్లించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం



**అనంతపురం, ఏప్రిల్ 03 నవభూమి :**అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి మరియు 2025-26వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా మరియు కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిర ఆస్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిరమైన ఆస్తుల ఏర్పాటుకు ఒక వరంలాంటిదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు.ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల కింద 238 చెరువుల యందు పూడిక తీత పనులు, 575 సేద్యపు నీటి కుంటలు, 1,276 కొండల యందు నీటి నిల్వ కందకాలు, 2,347 డగ్ అవుట్ పాండ్స్, 374 పంట కాలువలలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. మౌలిక వసతులకు సంబంధించి 194.57 కిలోమీటర్ల సిసి రోడ్లను 73 కోట్ల 86 లక్షల 18 వేల రూపాయలతో, 10.39 కిలోమీటర్ల బిటి రోడ్లను 4 కోట్ల 85 లక్షల 60 వేల రూపాయలతో, 7.25 కిలోమీటర్ల సిసి డ్రైన్స్ ను మూడు కోట్ల 93 లక్షల 60 వేల రూపాయలతో, 1,437 పశువుల షెడ్లను 29 కోట్ల 16 లక్షల 90 వేల రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. పశువుల షెడ్లకు సంబంధించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు.జిల్లాలో గత సంవత్సరం పూర్తి చేసిన నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల ద్వారా 1.74 ల నీటిని భూగర్భ జలాలుగా పెంపొందించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 8051.94 ఎకరాలలో (3220.77 హె.) విస్తీర్ణములో ఉద్యాన పంటలలో వివిధ రకాలైన మామిడి, దానిమ్మ, బత్తాయి, జామ, నేరేడు మొదలగు పండ్ల తోటల పెంపకము చేపట్టడం జరిగిందన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరం లో 120.00 లక్షల పనిదినాలు కల్పించి 375.00 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యముగా నిర్దేశించుకున్నామన్నారు. 2025-26 మొదటి త్రైమాసికములో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షల పనిదినాలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల పనిదినాలు కలిపి మొత్తం 68.00 లక్షల పనిదినాలు పూర్తి చేసేందుకు లక్ష్యముగా నిర్దేశించామన్నారు.అలాగే 8,000 ఎకరాలలో పండ్లతోటల పెంపకము చేపట్టనున్నామన్నారు. ఉపాధి హామీ కింద పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన నీడ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ అందించడం, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీ, ఎమ్ఐడిహెచ్ (ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకాలు ఉన్నాయని, దాని కింద 1,500 హెక్టార్లలో ఉద్యాన పంటలను క్రాప్ సబ్సిడీ, ప్లాంట్ మెటీరియల్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు మరియు కార్యాచరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 646 పశువుల నీటితొట్టెల నిర్మాణాలు, 31 చెరువుల పునరుద్ధరణ పనులు, 9 వేల ఫారం పాండ్స్ నిర్మాణాలు, 93 కిలోమీటర్ల మేర సప్లై మరియు ఫీడర్ చానల్ యందు పూడిక తీత పనులు, సగటు వేతనంలను "పంచ ప్రాధాన్యతలు" గా నిర్దేశించుకొని రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సగటు వేతనం రూ.307/- పొందే విధంగా గ్రూప్ మార్కింగ్ ఇచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నీటి నిల్వ మరియు భూసార సంరక్షణ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు, రైతులకు సుస్థిర ఆదాయ వనరులను కల్పించుటలో భాగంగా పండ్లతోటల పెంపకం, మౌళిక వసతులలో భాగంగా సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు మొదలకు పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలని, తద్వారా ఆదాయం పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ ను దేశంలో 151 జిల్లాలలో అమలు చేయడం జరుగుతోందని, అనంతపురం జిల్లాలో కూడా ఈ పథకం కింద నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించే చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 109 కోట్లతో 6,948 పనులను పూర్తి చేసి దేశంలో 11వ స్థానంలో నిలిచామన్నారు.

# కోకో హబ్‌గా అంబేద్కర్ కోనసీమ జిల్లా

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం ఏప్రిల్ 3.(నవభూమి ప్రతినిధి) :**కోకో సాగుకు ఎంతో అనువైన వాతావరణం ఉందని ఆ దిశగా కోకో సాగు విస్తీర్ణాన్ని దశల వారీగా పెంచుతూ కోకో హబ్ గా జిల్లా గా అంబేద్కర్ కోనసీమ జిల్లా ను తీర్చి దిద్దే చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. గురు వారం స్థానిక కలె క్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయి కోకో కమిటీ ఆధ్వర్యంలో ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి కోకో కాయల కోత అనంతరం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కై చేపట్టాల్సిన చర్యలపై సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఏక పంటగా కొబ్బరి సాగుతో విరాజిల్లేదని ఫీడ్ నల్లి తాకిడి తో కొబ్బరి దిగుబడి తగ్గిపో యి కేవలం కొబ్బరి పై ఆధార పడి రైతు మనుగడ సాగించ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు ఇలాంటి తరుణంలో రైతును అన్ని విధాలుగా ఆదుకుంది కోకో పంటని, కాబట్టి కొబ్బ రిలో అంతర పంటగా సాగు చేయ దానికి అత్యంత అను కూలమైన వాతావరణం ఉందన్నారు. మొక్క నాటిన మూడో ఏడాది నుండి నుండి దిగుబడి వస్తుందని కాయల నుండి తీసిన గింజలను నాణ్యతతో ప్రాసెసింగ్ చేయు విధానాల పట్ల స్థానిక రైతాం గానికి అవగాహన లేక పోవ దంతో గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్న నేప థ్యంలో వెయ్యి ఎకరాలకు ఒక కామన్ పర్మింటేషన్ కేంద్రాన్ని ఒక ఎకరం స్థలంలో నెలకొల్పే దిశగా సమగ్ర ప్రతిపాదనలు రూపకల్పనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు .యూనిట్ నెలకొల్పేందుకు శాస్త్రవేత్తల సమన్వయంతో సమగ్రమైన ప్రతిపాదనలను రూపొందించి సమర్పించాల న్నారు. ప్రభుత్వ పరంగానే యూనిట్లు నెలకొల్పుతూ రైతుల నుండి నేరుగా కాయలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి పూర్తి నాణ్యత ప్రమాణాలతో గింజలను రూపొందించి కంపెనీలకు విక్రయించడం జరుగుతుం దన్నారు అంతర్జాతీయంగా మంచి గిరాకీ కలిగిన కోకో పంట ప్రాసెసింగ్ విధానం మెరుగుపరిచేందుకై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దేశీయ అవసరాలకు సరిపడా దిగుబడులు లేనందున ఈ పంటకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు ఒకప్పుడు ప్రధాన పంట అయిన కొబ్బరిపంట వల్ల నేడు ఆదాయం తగ్గి , ముఖ్యమైన ఆదాయ వనరు గా కోకో పంట మారిందన్నారు కొబ్బరిలో అంతర పంటల సాగులో దీన్ని భాగం చేసుకుని ఎంతో మంది రైతులు అభివృద్ధి పథంలో పయనిస్తున్నార న్నారు. జిల్లాలో ప్రస్తుతం 2500 ఎకరాలలో కోకో పంట ఉందని దీనిని దశలవారీగా ఏడాదికి వెయ్యి ఎకరాలు చొప్పున విస్తీర్ణాన్ని పెం చేందుకు కార్యాచరణ అమలు కాబడుతోందన్నారు. ఈ కార్యక్రమం లోఉద్యాన విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ తిరుపతి, సీనియ ర్ శాస్త్రవేత్త డాక్టర్ మాధవి లత శాస్త్ర వేత్త నవీన్ కుమార్ జిల్లా ఉద్యాన అధి కారి బివి రమణ, రమ్య ఫుడ్స్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి వీరారెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, ఉద్యాన అధికా రులు దిలీప్, చందన తదితరులు పాల్గొన్నారు.

### మల్టీ లెవెల్ మార్కెటింగ్

# కేటుగాళ్ల కొత్త ట్రిక్ . . జాగ్రత్త !

◆ మాల్టీ లెవల్ మార్కెటింగ్ మాయలో పడోద్దని ప్రజలకు పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు విజ్ఞప్తి






**కాశినాయన ఏప్రిల్ 0 3 ( నవభూమి ) :**మల్టీ లెవెల్ మార్కెటింగ్ మాయలో పడొద్దని ప్రజలకు పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంట్లో ఉంటూనే సంపాదించవచ్చనే కొందరు మోసగాళ్లకు నమ్మి మోసపోవద్దు అంటున్నారు. తమ ఉత్పత్తులు కొంటే లాభాలు వస్తాయని బ్రెయిన్ వాష్ చేసే వాళ్ళతో జాగ్రత్త ఉండాలని హెచ్చరిస్తున్నారు. పేరు ఏదైనా సరే మల్టీ లెవల్ మార్కెటింగ్ అంటేనే పచ్చి మోసమేనని అలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఈ జి , అశోక్ కుమార్ " ఆదేశాలు ప్రకారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ లల్లో మల్టీలెవల్ మార్కెటింగ్ మహా మోసం గురు " అనే పోస్టర్ పోస్టర్లు వచ్చాయి , ప్రోడక్టుల పేరిట చైన్ లింక్ మార్కెటింగ్ జరుగుతుంది. ఇంట్లో సామాన్లు , మెడిసిన్ , బైక్ బిజెనెస్ చేస్తే లాభాలు అంటూ మోసాలకు పాల్పడుతున్నారు , గృహిణులకు సదా అవకాశమంటూ ఓదరగొట్టే ప్రకటన గుప్పిస్తున్నారు , మీతో పాటు నలుగురిని చేర్చుకోవాలని బ్రెయిన్ వాస్ కు పాల్పడుతున్నారు. పేరు ఏదైనా అక్కడ జరిగేది. పచ్చి మోసమే తక్కువ పెట్టుబడితో రెట్టింపు ఆదాయం కొత్త సభ్యులను చేర్పిస్తే అదనంగా బోనస్ లు అంటూ ఆన్లైన్లో ప్రచారం చేస్తారు. నమ్మి ప్రజలు డబ్బులు రెండు ఆలోచన లేకుండా వాళ్ళ చేతిలో పెడతారు. క్రమేనా మనం కట్టే డబ్బులు కు మొదట్లో కొంత మేరకు వడ్డీ వేస్తారు . తరువాత కొద్ది రోజుల తరువాత హఠాత్తుగా కంపెనీ బిచాన ఎత్తివేస్తారు . ఇవి గత కొంతకాలంగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ చేసిన మోసాలు అలాంటి వాటి పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలని పలు రకాల సూచనలు పోలీసులు చేస్తున్నారు. ఎవరైనా తాము మోసపోయం అని గ్రహిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కి కాల్ చేసి సంప్రదిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులు తమ వ్యక్తి గత అకౌంట్ లు హ్యాక్ కు గురి కాకుండా చేస్తారు అన్నారు. ఈ మధ్య కాలంలో కలస పాడు మండలంలో ఒక గృహని ఇంట్లో నుంచి డబ్బులు సంపాదించవచ్చు దురాశతో ఆన్లైన్ కొంత మంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడటంతో వెంటనే స్పందించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. తమ అకౌంట్లు హ్యాక్ కు గురుయ్యవకాశం ఉన్నదని పోలీసులు సూచించడంతో వాళ్ళ అకౌంట్ లు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించి అకౌంట్లను లాక్ చేసుకవడం జరిగింది . మల్టీ లెవల్ మార్కెటింగ్ జోలికి వెళ్ళకండి మీతో పాటు మరికొందని బలిచేయకండి అని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంట పొలాలకు వెళ్ళే దారిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### మండల తహసీల్దార్‌కు గొంటూవారిపల్లీ గ్రామస్తులు వినతి



**కాశినాయన ఏప్రిల్ 0 3 ( నవభూమి ):**గొంటువారిపల్లె గ్రామ రైతులు గురువారం మండల తహసీల్దార్ వెంకటసుబ్బయ్య కు గురువారం వినతిపత్రం అందజేశారు. గొంటువారిపల్లె గ్రామ రెవెన్యూ పొలాలకు ఉన్న రస్తాను కొంచం కొంచం గా ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. సుమారు 20 అడుగుల వెడల్పు ఉన్న రస్తా కాస్త 9-10 అడుగులకు పరిమితమైనది .గ్రామములో సర్వే నెంబర్ 90 ,91 180 లో గ్రామ సచివాలయం దగ్గర నుంచి రాళ్ళవాగు వరకు సుమారు 3.09 సెంట్లు ఉన్న రస్తా ను ఇరువైపుల పొలాల వారు పట్టా భూముల్లో కలుపుకొని(ఆక్రమించుకొని) రాతి గోడలు నిర్మించుకున్నారని వాపోయారు. పూర్తిగా 20 అడుగులు ఉన్న దారిని చిన్నదిగా చేశారు. దారి చిన్నదవటంతో పశువులు., గొర్రెల కాపరులు, రైతులు పొలాల్లో పండిన పంటలను ఇంటికి తీసుకొని వచ్చేదానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ దారివెంబడి ట్రాక్టర్ వెళితే, మనిషి కూడా తొలిగేదానికి లేదని, మా పొలాలకు ఉన్న దారులు కనుమరుగయ్యేలా ఉన్నాయన్నారు. మండల తహసీల్దార్ స్పందించి పూర్తిస్థాయిలో సర్వే చేసి,హద్దులు నిర్ణయించి ప్రభుత్వ రస్తాను ఇరువైపులా ఆక్రమనలు తొలగించి రైతులకు న్యాయం చేయగలరు అని గొంటువారిపల్లె గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసారు.

## ఈదరపల్లి వంతెన నిర్మాణానికి శ్రీకారం

### ఆక్రమణ తొలగింపునకు రంగం సిద్ధం





**అమలాపురం. ఏప్రిల్ 3(. నవభూమి ప్రతినిధి) :** నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిన కారణంగా నూతన వంతెనల నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ మహేష్ కుమార్ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గురువారం స్థానిక ఈదరపల్లి వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పరి శీలించారు. వంతెన స్థితిగతులు రాకపోకల అంశాలపై శాసనసభ్య లు జిల్లా కలెక్టర్ వారికి వివరించారు వంతెనకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వారు నిశితంగా పరిశీలించి వంతెన నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులను లేకుండా పూర్తిగా ఆక్ర మణలను తొలగిం చాలని అధికారులను ఆదేశించారు వంతెన వద్ద రోడ్ల ఇరువైపులా ఉన్న ఆక్రమణల వివరాలను ఆర్డిఓ తాసిల్దారు సర్వేయర్లు జిల్లా కలెక్టర్ వారికి రికార్డుల ఆధారంగా వివరించారు ఆక్రమ ణలను పూర్తిగా తొలగించి వచ్చే నెలలో నూతన వంతెన నిర్మా ణాన్ని రూ 2 కోట్ల అంచనా వ్యయం తో ప్రారంభించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పూర్తిగా ఆక్రమ ణలను తొలగించి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ స్థానిక పురపాలక, రహదారులు భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వారు నడిపూడి లాకు వద్ద ట్రాఫిక్ మల్లింపు కొరకు స్థానిక శాసనసభ్యులు ఆనందరావు వారు ప్రతి పాదించిన నూతన ప్రతిపాదిత వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కృష్ణారావు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారిని కే మాధవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి బాబ్జి రాజు, మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు స్థానిక తాసిల్దార్ అశోక్ కుమార్ రహదా రులు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించడంలో అధికారులు పూర్తి వైఫల్యం?



**బాపట్ల-నవభూమి :**ధాన్యం కొనుగోలు విషయం లోను, పచ్చిమిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలోను అధికారులు వైఫల్యం చెందారని నల్లమోతు వారిపాలెం ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు అధికారులు పై మండిపడ్డారు.కర్లపాలెం మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోకొన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతున్నప్పటికీ బాపట్ల ప్రాంతంలో ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు వైఫల్యం చెందటనడంలో అతిశయోక్తి లేదన్నారు.మనకు ఇచ్చిన టార్గెట్ పూర్తి అయినది ఇక మేము ధాన్యం తీసుకొము అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు.గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు అధికారులు ఫోటోలకే పరిమితం అవుతున్నట్లు సాంబశివరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సందర్శన



**బాపట్ల - నవభూమి :** వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సందర్శన కార్యక్రమం నేల సజీవంగా ఉంటేనే మొక్కలు ఫలవంతమైన ప్రయోజనాన్ని రైతులకు చేకూరుస్తాయని,నేలను సజీవంగా ఉంచుకోవాలంటే పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ వ్యవసాయ వ్యర్థాలను పునర్వినియోగించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. ఐసిఏఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై వ్యవసాయ కళాశాల సేద్య శాస్త్ర విభాగంలో ఏర్పాటుచేసిన రైతుల అవగాహన,సందర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని,సూక్ష్మ జీవులు,వానపాములను కాపాడుకోవడం ద్వారా మట్టి జీవన ప్రమాణాన్ని పెంపొందింపజేసుకోవచ్చని రైతులకు వివరించారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను చేపట్టేందుకు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే ఇటువంటి ఎక్స్‌పోజర్ విజిట్లలో రైతులు విస్తృతంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా సాంకేతికపరమైన అభివృద్ధిని సాధించవచ్చన్నారు.కళాశాలలోని వర్మీకంపోస్టు,అజోల్లా,పుట్టగొడుగుల పెంపకం యూనిట్లను సందర్శింపజేసి ఆయా అంశాలపట్ల వారికి అవగాహన కల్పించారు.సేద్య విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొండుభొట్లవారి పాలెం గ్రామానికి చెందిన 25 మంది రైతులు,మృత్తికా శాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్,ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సుశీల,డాక్టర్ బి.సురేష్ కుమార్,డాక్టర్ డి.వి.యస్.అక్షయ్, డాక్టర్ వై.ఎర్రు నాయుడు,డాక్టర్ బి.మౌనిక,డాక్టర్ బి.రాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీపీఐ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ



**బాపట్ల నవభూమి :** ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి అహోరాత్రులు పనిచేసిన నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడిగా పేరు తెచ్చుకున్న అమరజీవి కామ్రేడ్ సీపీఐ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ శనివారం బాపట్లలో జరుగుతుందని సీపీఐ నాయకులు ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. బాపట్లలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో సీపీఐ పార్టీ పు:న నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా ఉద్యమాల నేతగా ఎదిగిన కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ గత నెల 23వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు కామ్రేడ్ సీపీఐ శ్రీధర్ సంస్మరణ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బావూడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్‌కుమార్, సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంటా అంజిబాబు, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్. కోటేశ్వరరావు, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆవుల శేఖర్, ఎ.పి. వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.వెంకట్రావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ గుదె రాజారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సి.పి.ఐ. ప్రకాశం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఎల్. నారాయణ, సి.పి.ఐ. పల్నాడు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మారుతీ వరప్రసాద్, ఎ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేకల ప్రసాద్, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జిల్లా ప్రముఖులు హాజరుకానున్నట్లు సింగరకొండ తెలిపారు. కామ్రేడ్ జేబీ శ్రీధర్ సంస్మరణ సభకు పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని సింగరకొండ కోరారు.

## వడగాల్పులకు,తాగునీటికి ఇబ్బంది పడకుండా

# ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల-నవభూమి :**వేసవి కాలంలో ప్రజలు వడగాల్పులకు,త్రాగునీటికి ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వడగాల్పులు ఎక్కువగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ప్రజల కొరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయా లన్నారు. చలివేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు.ఉపాధి హామీ పనులు జరిగే చోట పనులను ఎండ రాకముందు,ఎండ తీవ్ర తగ్గిన తర్వాత మొదలు పెట్టాలన్నారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులకు విరామం ఇవ్వాలన్నారు.అత్యవసరమైన పరిస్థితిలో పనిచేయవలసి వస్తే అక్కడ వారిని మంచి నీళ్లు, ఎలక్ట్రో నీళ్లు,పండ్ల రసాలు తీసుకోవాలన్నారు.వడదెబ్బ తగిలినప్పుడు వారిని వేడి ప్రదేశం నుండి చల్లని ప్రదేశానికి తీసుకు వెళ్లాలన్నారు.ఒళ్ళు వెచ్చబడినట్లైతే చల్లని తడి గుడ్డతో ఒళ్ళు తుడవాలన్నారు.చల్లని నీటిని తీసుకోవాలని తెలిపారు.వెచ్చదనం తగ్గన పరిస్థితుల్లో వారిని వెంటనే 108,104లో ఆసుపత్రికి తరలించాలన్నారు.వడదెబ్బ కారణంగా మరణాలు జరగకుండా చూసుకోవాలని,ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పత్రికలు,కరపత్రాలు, దేవాలయాలు,మసీదులు,చర్చిలలో ఉండే మైకుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగే విధంగా ప్రచారం చేయాలని వైద్య శాఖ అధికారులకు తెలిపారు.ఆశా వర్కర్లు ఒంటరి వృద్ధ మహిళల ఆరోగ్య పరిస్థితులను ప్రతిరోజు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.డయేరియా వ్యాధి సోకకుండా అన్ని జాగ్రత్త తీసుకోవాలన్నారు.సచివాలయ పరిధిలో త్రాగునీటిని అన్ని రకాల పరీక్షలు చేయడానికి సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమైనదని తెలిపారు.దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకకుండా నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలను గమనించి నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ప్రజలు ప్రతి గురువారం రాత్రికి డ్రమ్ములలోని నీటిని తీసివేయాలని,శుక్రవారం ఉదయం వాటిని ఎండబెట్టి సాయంత్రం నీళ్లు నింపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజలకు కుక్కల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.70 సంవత్సరాల పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ కింద కార్డు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని,అందుకు ఈకేవైసీ చేయించాలని జిల్లా వైద్యాధికారులను ఆయన ఆదేశించారు.దీని ద్వారా వారికి ఐదు లక్షల వరకు వైద్య సేవలు వర్తిస్తాయని తెలిపారు.ఈ కార్డు ఉన్నవారు ఇతర రాష్ట్రాల్లో కూడా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు.గ్రామాలలో,పట్టణాల్లో శానిటేషన్‌పై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆరా తీశారు.శానిటేషన్‌పై ఐవిఆర్ఎస్ ద్వారా సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు.42 శాతం మంది అసంతృప్తి వ్యక్తపరిచినట్లు ఆయన తెలిపారు.ప్రతిరోజు సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర వస్తువులను వేరువేరుగా సేకరించాలని,వాటిని ఎస్ డబ్ల్యూ పిసి ప్రదేశంలో పడవేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.సేకరించన చెత్తను రోడ్లకు ఇరువైపులా పడవేస్తున్నట్లు గమనించడమైనదని తెలిపారు.కొన్నిచోట్ల వాటిని కాల్చివేస్తున్నట్లు తెలిపారు.ఇకపై చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లు,కాల్చినట్లు తెలిసిన యెడల సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని ఆయన అధికారులను హెచ్చరించారు.త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మంచినీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నీటిని క్లోరినేషన్ జరుగుతుందా లేదా, నీటి పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎస్‌డబ్ల్యూపిసిలు లేని చోట్ల వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాల కొరకు సంబంధిత అధికారులతో చర్చించి వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు.కొన్నిచోట్ల ఎస్‌డబ్ల్యూపిసిలు న్న వాటిని పాక్షికంగా మాత్రమే వాడుతున్నారని,వాటిని పూర్తిస్థాయిలో వినియోగించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.సమ్మర్ స్టోరేస్ ట్యాంకులలోని నీటి నిల్వలపై జిల్లా కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆరా తీశారు.వేసవి కాలంలో ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు.నీటి సరఫరా లో పైపుల లీకులను గమనించి ఏప్పటికప్పుడు మరమ్మత్తులు చేయించాలని,నీరు వృధా కాకుండా చూడాలని,నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.తక్కువ లోతుల గల బోర్ల నుండి నీటిని వాడవద్దని,అవి కలుషితంకు గురి అవుతున్నాయని ప్రజలకు అవగాహన కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.గ్రామ సచివాలయ,వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని కొన్ని మండలాల్లో ఇంటి వద్ద పనికి సంబంధించి సర్వే పూర్తి కాలేదని,వాటిని ఈ నెల ఆరవ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.విలేజ్ ప్రొఫైల్ ఆధారంగా వాటిని సరిచూసుకోవాలని ఆయన తెలిపారు.ఆరు సంవత్సరంలోపు పిల్లల యొక్క ఆధార్ ఎన్రోల్మెంట్ ను అంగన్వాడి మరియు ఏఎన్ఎంల సహకారంతో ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు.ప్రతి గ్రామంలో వ్యక్తిగత అవసరాలు,సామూహిక అవసరాలపై సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలో పశువుల కొరకు పచ్చి గడ్డి పెంచేందుకు ప్రభుత్వ భూములను,వాగులు,కాలువలు,కుంటల ప్రక్కన భూములను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఆ భూములలో బోర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆ ప్రదేశంలో పచ్చగడ్డిని పెంచి వాటిని అమ్మి గ్రామాల యొక్క తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు,బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల డిఎల్‌డివో విజయలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందనగర్ దళిత క్రైస్తవ స్మశానానికి దారి కల్పించండి



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని ఆనంద నగర్ దళిత క్రైస్తవ స్మశానానికి దారి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి ఆనంద్ నగర్ ప్రజలు దళిత సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వినతి పత్రం అందజేశారు.పట్టణంలోని ఆనంద నగర్ దళితులకు గత 50 సంవత్సరాల క్రితం సూర్యలంక బైపాస్ పక్కన 35 సెంటు స్థలము స్మశాన వాటికకు మంజూరు చేశారన్నారు.అప్పటి నుంచి ఆనందనగర్ దళితులు దళిత క్రైస్తవులు సాంప్రదాయ బద్ధంగా పార్థివదేహాలను పెట్టెలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఖననం చేసుకునేవారు ఇప్పుడు ఆనందనగర్‌లో జనాభా పెరుగుదల వలన 130 కుటుంబాలు ఏర్పడ్డాయని స్మశాన భూమి సరిపోవడం లేదన్నారు. ముఖ్యంగా బైపాస్ నుంచి స్మశానంకు వెళ్లేందుకు మార్గం లేదని స్మశాన భూమిని చుట్టుపక్కల ఉన్నవారు ఆక్రమించుకోగా మిగిలిన కొద్దిపాటి భూమిలో శవాలను ఖననం చేసుకుంటున్నామన్నారు.ఈ సమస్యలన్నిటిని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ ఆనంద నగర్ ప్రజలకు స్మశానానికి వెళ్లేందుకు బాటలేక ఇబ్బంది పడుతున్నారని పంట పొలాల్లో నుంచి వెళ్ళవలసి వస్తుందని స్మశానానికి వెళ్లడానికి బాట మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళిని కోరటం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ బాట మంజూరు చేసే విధంగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరలో మీకు బాటను ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు,సీనియర్ దళిత నాయకులు కొరగంటి శ్యాము,ఆనంద నగరకు చెందిన కొప్పోలు,లక్ష్మీ,కంచర్ల మేరీ,చింతబత్తిన యేసు ప్రియ,వరదల అన్నమ్మ,కాంద్రు వాణి, చేగుడి పౌలు,పెరికల బాబు,మోదే నారాయణ,చింతా శాంత కుమార్,పాస్టర్ మోజెస్,పాస్టర్ ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పనులు పరిశీలన చేసిన కలెక్టర్

## రెండు మండలాల్లో విస్తృత పర్యటన





**ఆత్మకూరు. నవభూమి :**జిల్లాలో జరుగుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ పనులు, నీటి తొట్టెల నిర్మాణాలు, సిమెంట్ రోడ్డు పనులు జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్రిపాడు, దుత్తలూరు మండల పరిధిలో విస్తృత పర్యటన నిర్వహించారు. డీసీ పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పీఎం సూర్యఘర్ కార్యక్రమం పరిశీలించారు. అనంతరం డ్వామా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటి తొట్టెలను కలెక్టర్ ప్రారంభించారు. రామానాయుడు పల్లి లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు ఈ సందర్భంగా చిన్నారుల కు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువు తూకాలను దగ్గరుండి పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.అనంతరం వెంకటంపేట గ్రామంలో రీ సర్వే గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. దుత్తలూరు మండల కేంద్రంలో పీఎం సూర్యఘర్ కార్యక్రమం పరిశీలించారు.

# నేడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పర్యటన



**అద్దంకి, ఏప్రిల్ 3 (నవభూమి)** అద్దంకి పట్టణంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించనున్నారని మంత్రి వ్యక్తిగత కార్యాలయం సిబ్బంది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 9:30 గంటలకు ప్రకాశం ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం 10:30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొంటారని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# బదిలీ అయిన కానిస్టేబుల్‌కు సన్మానం



**పెద్దపంజాణి నవభూమి ఏప్రిల్ 3 :**పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు స్థానిక పెద్దపంజాణి పోలీస్ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.గత నాలుగు సంవత్సరములుగా పెద్ద భయానికి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి సదుం పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో గురువారం స్థానిక పెద్దపంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి తన సిబ్బందితో కలసి బదిలీపై వెళ్తున్న వెంకటేష్ రెడ్డి కానిస్టేబుల్ కు కానిస్టేబుల్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ఈఓపీఆర్డీ శారదాదేవి





**పెద్దపంజాణి నవభూమి ఏప్రిల్ 3 :**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈఓపిఆర్డీ శారదాదేవి అన్నారు. గురువారం పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేయాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయరాదని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల ప్రక్కన పేడ దిబ్బలు వేయరాదని తెలిపారు. ఇప్పటికే పేడ దిబ్బలు ఉన్నట్లు గుర్తించినట్లైతే సంబంధిత యజమానికి తెలిపి వెంటనే తొలగించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని కార్యదర్శులకు సూచించారు. అనంతరం పొట్టగానిపల్లెలో పర్యటించి పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న చెత్త సేకరణ కార్యక్రమంపై ఆరా తీశారు. ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్దేశించిన ఫోన్ నెంబర్ల ద్వారా చెత్త సేకరణ, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటారన్నారు. అలా ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు ఫోన్ తీసి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

# నరసాపురం ప్రభుత్వ చౌక దుకాణాన్ని సీజ్ చేసిన అధికారులు



**నరసాపురం-నవభూమి** మండలంలోని నరసాపురం గ్రామములో ఉన్న చౌక దుకాణము ను ఎన్ఫోర్స్మెంట్ డీటి శివశంకర్ అధికారులతో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో 50 బస్తాలు బియ్యం , 75 కేజీలు చక్కెర తకువగా ఉన్నట్లు గుర్తించి చౌక దుకాణం ను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఆరవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య



**ఆత్మకూరు-నవభూమి :**నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో బాలికోన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న నిహారిక (11) ఇంటి బాత్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. ఆమేరకు తమ కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు.వివరాల్లోకి వెళితే పాఠశాల నుండి ఇంటికి వచ్చి స్నానం చేసి వస్తానని బాత్రూంలోకి వెళ్లి న కుమార్తె ఎంతసేపటికి బయటకు రాలేదనీ దాంతో వెళ్లి చూడగా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించామన్నారు. కుమార్తె ఉరి వేసుకుని చనిపోయి ఉన్న ఘటనను చూసిన తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు .వెంటనే పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు బాలికను తరలించినారు .నిహారిక అప్పటికే మృతి చెందిందని ధ్రువీకరించి నారు .స్థానిక ఎస్సై జీలాని సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నరు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయిల అరెస్ట్



**బాపట్ల - నవభూమి :** మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో స్థల వివాదం నేపథ్యంలో ఢిల్లీ ఆగ్రాలో పనిచేసే సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చీదరబోయిన నాగేశ్వరరావుపై కత్తితో దాడి చేసి హత్యాయత్నంకు యత్నించిన ఘటనలో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు చీరాల డిఎస్పి మొహమ్మద్ మోయిన్ తెలిపారు.ఈపురుపాలెం పోలీస్ స్టేషన్లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముద్దాయిల్కైన సిహెచ్ లక్ష్మీనారాయణ,సిహెచ్ వీరయ్య,సీహెచ్ భరత్ కుమార్,గొర్ల వేణు,వి.కుమార్ స్వామిలను కావూరివారిపాలెం జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఆరవ ముద్దాయి పి.లక్ష్మీనారాయణ పరారీలో ఉన్నాడని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.తీవ్రగాయాల్కైన బాధితుడు కోలుకుంటున్నట్లు తెలిపారు.భౌతిక సాక్ష్యాలు,సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలు ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ తగిన ఆధారాలతో అరెస్టు చేశామన్నారు.సంబంధిత న్యాయ స్థానంలో ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.కేసు చేదనలో కృషి చేసిన రూరల్ సీఐ పి.శేషగిరిరావు,ఎస్సై ఏ.చంద్రశేఖర్,సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు



**బాపట్ల -నవభూమి :** పట్టణంలోని 33వ వార్డులో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు చంగళ్ళురాయుడు తోటలో స్మశాన వాటికను ఈస్టర్ పండగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ కరుణా,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రేయ,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ,కూచిపూడి ఝాన్సీ రాణి,కూచిపూడి జాషువా పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.





# విజయ హాస్పిటల్‌లో నేటి నుంచి నూతన వైద్య సేవలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల విజయ హాస్పిటల్ యాజమాన్యం నూతన ఓపిడి సేవలను ప్రముఖ క్రైస్తవ ద్వైవజనులు డాక్టర్ రెవ.డివి కృపాకరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారభించారు.బాపట్ల పరిసర ప్రాంత ప్రజలకు నూతన వైద్య సేవలును అందుబాటులోకి తీసుకువచ్చామని విజయ హాస్పిటల్ డ్కెరెక్టర్ డాక్టర్ మీనా తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా బాపట్ల లక్ష్మీకాంతమ్మ హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సేవలను విజయ హాస్పిటల్ పేరుతో విశేషమైన వైద్య సేవలను అంతే అంకితభావంతో పాత తరం విలువలు స్ఫూర్తితో తక్కువ ఖర్చుతో బాపట్ల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ నూతన ఓపి సేవలు చిన్నపిల్లల విభాగంలో డాక్టర్ పాలపర్తి వినోద్ కుమార్ ఎంబిబిఎస్,డిసిహెచ్ ఎండి పీడియాట్రిక్స్ సిఎంసి వెల్లూరు వైద్య కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించిన వైద్యుడు ఇప్పుడు బాపట్ల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.బాపట్ల ప్రజలు వైద్య సిబ్బంది వ్యాధి నిర్ధారణ కోసం గుంటూరు విజయవాడ నగరాలకు పరీక్షలను పంపించడం అవసరం లేకుండా డాక్టర్ యాని మేరీ ప్రశాంతి చూసే విధంగా అధునాతనమైన దయాగ్నస్టిక్స్ సెంటర్‌ను కూడా ప్రారంభించారని తెలిపారు.పాలిమెటివ్ కేర్,వ్యాధి నిర్ధారణ విభాగంలో డాక్టర్ యానిమేరి ప్రశాంతి తానికొండ ఎంబిబిఎస్ ఎండి పాథాలజీ స్పెషలిస్ట్ ఇన్ పాలియేటివ్ కేర్ మెడిసిన్ సిఎంసి వెల్లూరులో చదివి పుట్టి పెరిగిన బాపట్ల ప్రజలకు సేవ చేయాలనే అంకితభావంతో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా,డాక్టర్ జ్యోతి,డాక్టర్ మునిరాజ్,ఐయమ్ఐ బాపట్ల సెక్రటరీ డాక్టర్ మధు సాల్మన్,మానవతా సంస్థ బాపట్ల సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు: డిఎస్పి సుంకర మురళి హెచ్చరిక



**అమలాపురం .ఏప్రిల్3.( నవభూమి ప్రతినిధి):** కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు. వుంటుం దని డిఎస్పి సుంకర మురళి మోహన్ ఒక ప్రకటనలో తెలియజేసారు. కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కొత్తపేట . రావులపాలెం. ఆత్రేయపురం. అమలాపురం. పి గన్నవరం. అంబాజీపేట. అయినవిల్లి. నగరం. రాజోలు. సకినేటిపల్లి. మలికిపురం. ప్రాంతాలకు ఇది వర్తిస్తుందన్నారు. వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదన్నారు. అటువంటివి జరపడానికి ముందుగా డి ఎస్ పి కార్యాలయంలో పోలీసు అనుమతి పొందవలసి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## హెచ్ఎం కృష్ణారెడ్డికి అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డ్



**అమలాపురం. ఏప్రిల్ 3.( నవభూమి ప్రతినిధి) :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం మండలం ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఎస్వి కృష్ణారెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా అవార్డు కు ఎంపికయ్యారు. దక్షిణ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్ పి ఎల్ టి ఓ) సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగాల్లో కృషిచేసిన ప్రముఖులను అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో ఏప్రిల్ 13న ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రధానం చేయనున్నట్లు హెచ్ఎం కృష్ణారెడ్డి తెలిపారు. గతంలో కూడా కృష్ణారెడ్డి అనేక అవార్డులను పొందారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభా అవార్డు కు ఎంపికైన కృష్ణారెడ్డిని పలువురు ఉపాధ్యాయులు అభిమానులు విద్యార్థుల తల్లితండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

**మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి**



**బాపట్ల- నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు గురువారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. జి.బి.సి రోడ్డు, సూర్యలంక రోడ్డు, రథంబజార్ ల ప్రధాన వీధుల నందు పారిశుధ్యాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ప్రధాన వీధులలో ఎక్కడ కూడాను చెత్త నిలువలు ఉండడానికి వీలులేదని సిబ్బందికి సూచించారు.ఎప్పటికప్పుడు నిల్వలను తరలించాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. గృహ యజమానులు వద్ద నుండి సేకరించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తదుపరి మాత్రమే తీసుకోవాలన్నారు. వార్డుల నందు డ్రైనేజీ పూడిక తీత పనులను నిత్యం చేపట్టాలన్నారు. 2 వ వార్డు విద్యుత్ సబ్ స్టేషన్ రోడ్డు నందు ప్రత్యేక సిబ్బంది చేస్తున్న డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ ను స్వచ్ఛంగా నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పట్టణంలో త్రాగునీటి సరఫరా విషయం గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు. వార్డులందు ప్రతిరోజు పర్యటించి త్రాగునీటి సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నవో లేవో ప్రజలనే అడిగి స్వయంగా తెలుసుకోవాలన్నారు. వేసవి ఎద్దడి దృష్ట్యా నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దిగువ ప్రాంతాలకు నీటి సరఫరా చేసే ట్రిప్ షీట్ ను తనిఖీ చేశారు.ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా అయ్యేలా తప్పక చూడాలన్నారు. అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ పరిశీలించారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలోని అర్హులైన 6 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో మల్లెల సునీత,చెట్టుపల్లి వందనం, షేక్ కరీమునిసా,రాజు రాంబాబు రెడ్డి, చాపల వెంకయ్యమ్మ,కాట్రగడ్డ సూర్య చెక్కులు అందుకున్నారు



### దొంగలు తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని

# దొంగతనాలకు పాల్పడే అవకాశం

◆ పోలీసులకు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై నిరంతర నిఘా ◆ ప్రతి ఒక్కరు తమ ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
◆ నేరాలను కట్టడి చెయ్యడంలో సీసీ కెమెరాలు క్రియాశీలక పాత్ర ◆ ఎస్పీ తుషార్ డూడి




**బాపట్ల- నవభూమి :** వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని తాళం వేసిన ఇళ్లనే దొంగలు టార్గెట్ చేసుకుంటారని తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు,తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమాచారం ఇచ్చి వెళ్లాలని ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు తెలిపారు.వేసవి సెలవులను ఆసరాగా చేసుకొని తాళం వేసిన ఇళ్లలో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని గురువారం ఎస్పీ సూచించారు.వేసవి సెలవుల్లో ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు,తీర్థయాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల మీ ఇంటిపై నిరంతర పోలీస్ నిఘాను ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు.ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామన్నారు.విహారయాత్రలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసి వెళ్ళేటప్పుడు ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో (లేదా) ఇతర సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలని సూచించారు.ఇంటిని గమనిస్తూ ఉండాలని పొరుగువారికి తెలపాలన్నారు.ఎప్పటికప్పుడు వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు.వీల్కెనంత వరకు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాల ఫుటేజ్‌ను సెల్ ఫోన్‌లలో చూసుకునే విధంగా అనుసంధానం చేసుకోవాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా ఇంటి పరిసరాలలో సంచరిస్తుంటే స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉంటుందన్నారు.ఇంటి లోపల,బయట లైట్లు వేసి ఉంచాలన్నారు.దాని ద్వారా దొంగలు ఇంటిలో వారు ఉన్నారు అనే భావనతో దొంగతనాలకు పాల్పడకపోవచ్చునని తెలిపారు.వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించడం, ఇంటి తలుపులు తెరచి ఆదమరచి నిద్రించడం జరుగుతోం దన్నారు.ఇదే అవకాశంగా తీసుకొని నేరస్తులు ఇండ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి రాత్రి సమయాలలో ఇంటి తలుపులు తెరచి నిద్రించరాదని హెచ్చరించారు.ఆరుబయట నిద్రించే వారి ఇంటికి తాళం వేసుకొని దానిని భద్రపరుచుకోవాలన్నారు.ముఖ్యంగా ఇండ్లలోని విలువైన వస్తువులు,నగదును బీరువాల్లోనే దాచుకునే అవకాశం ఉన్న కారణంగా బీరువా తాళాలు వేసుకోవాలని సూచించారు.ఈ విధంగా చేయడం వలన ఆ ఇండ్లలో చోరీలను అరికట్టడానికి పోలీసులకు వీలవుతుంద న్నారు.వేసవి కాలంలో చోరీలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాల్సిందిగా జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న తాళం వేసి ఉన్న గృహాల యొక్క సమాచారాన్ని సేకరించుకొని,రాత్రి గస్తీ తిరిగే సిబ్బందికి సదరు సమాచారం అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.గస్తీ సిబ్బంది ఆ గృహాలను తరచూ సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట గస్తీ తిరిగే సిబ్బంది పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరగాలన్నారు.అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి విచారించాలన్నారు.మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు.అనుమానితులు ఎక్కడ్కెనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు.తద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునని, అప్పుడే దొంగతనాలను నివారించగలుగుతామని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.

### చేతి పంపు బోరింగులు ప్రజలకు

# అందుబాటులోకి తీసుకురావాలి

**కాశినాయన ఏప్రిల్ 0 3 ( నవభూమి ) :**మండల అధికారి రమణయ్య కు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన పిడుగు మస్తాన్, రవి ఎండ తీవ్రతకు చేతి పంపు బోరింగులు ప్రజలకు అవసరం అధికారులు గుర్తించాలి ? సిపిఐ పోరుమామిళ్ల మండలంలో 17 పంచాయతీల్లో చేతిపంపు బోరింగులు చాలా వరకు రిపేర్లు చేయకపోవడం, నూతనంగా చేతిపంపు బోరింగ్ లకు ఉన్నతాధికారులకు మండల అభివృద్ధి అధికారులు చర్చించి ప్రజా అవసరాల కోసం ప్రతి పంచాయతీకి రెండు నూతన బోరింగులు చొప్పున 50 బోరింగులు మండలంలో అవసరం ఉన్నదని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందంతో మండల అభివృద్ధి అధికారి ఏవో రమణయ్య గారికి వినతి పత్రం అందించడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు మాట్లాడుతూ గతంలో బోరింగ్ మెకానికల్ ద్వారా ఏ ఏ గ్రామాలలో రిపేరు ఉన్నది అని ఎప్పటికప్పుడు తెలుసుకొని మరమ్మతులు చేయించడం జరుగుతూ ఉండేది . కానీ ఇప్పుడు అలాంటివి ఏమీ లేకపోవడం వలన ప్రజలు నీటి సమస్య తీవ్రమైనది . ప్రధానంగా బూరగమానుపల్లె నుండి గానుగ పెంట వరకు స్మశానాల స్థలాల వద్ద, నిత్యం ప్రజలు ఉండే ప్రాంతాలలో చేతి పంపు బోరింగ్ లు ఉండేవి కానీ ఏ ఒక్క బోరు కూడా మరమ్మతు చేయకపోవడం , కొత్త బోర్ వేయకపోవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మేకలకు, గొర్రెలకు , పశువులకు ఇబ్బంది లేకుండా గ్రామాలలో ఎక్కువగా , బీడు భూములు ఉండేవి. అందువలన ఎలాంటి ఇబ్బంది లేకుండా వుడేవి. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయింది. అందువలన మండల అభివృద్ధి అధికారులు 17 పంచాయతీల్లో ఏ ఏ పంచాయతీల్లో అవసరమని గుర్తించి, నూతన బోర్లకు అనుమతులు తీసుకురావాలని , పాత బోరింగులు రిపేరి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, చెన్నయ్య, ఫిరోజ్,, వీరయ్య, నరసింహులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# వేసవిలో కాలువల ప్రక్షాళనకు అవకాశం



**భీమవరం-నవభూమి :**ప్రభుత్వం ఓ అండ్ ఎం నిధుల రూపంలో కాలువల మరమ్మతులకు నీటి తీరువా నిధులను విడుదల చేస్తుంది. గత ఐదేళ్లలో ప్రభుత్వం పైసా విదల్చలేదు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు సాగలేదు. ఆ ప్రభావం గడచిన ఖరీఫ్‌లో చూపింది. భారీ వర్షాలతో పంటలు నీట మునిగి రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఏటా కాలువలు, డ్రెయిన్లు మరమ్మతులు చేస్తే అధిక వర్షాలు కురిసినా సరే ముంపు తీవ్రత ఉండదు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో డ్రెయినేజీ శాఖ, నీటి పారుదల శాఖ పరిధిలోని కాలువలు, డ్రెయిన్లు పూడుకుపోయాయి. ఈ ఏడాది ఖరీఫ్ లో వర్షాలకు పంట పొలాల్లో నీరు స్తంభించిపోయింది. నీటి తీరువా వసూళ్లు సక్రమంగా నిర్వహిస్తే ప్రభుత్వం వద్ద నిధులు అందుబాటులో ఉంటాయి. కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేసే వెసులుబాటు ఉంటుంది.70 శాతం తిరిగి రైతు ప్రయోజనాలకే రైతుల నుంచి వసూలు చేసిన నీటి తీరువా మొత్తంలో 70 శాతం తిరిగి కాలువల మరమ్మతుల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తారు. పశ్చిమ డెల్టా పరిధిలో పంట పొలాలకు ఏడాదికి ఎకరాకు రూ.350 వసూలు చేయాలి. ఆక్వా చెరువు లకు రూ.500 వసూలు చేసే బాధ్యత రెవెన్యూ శాఖ తీసు కుంటుంది. జిల్లాలో 1.33 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. ఆక్వా చెరువుల ద్వారా ఏడాదికి రూ.6.50 కోట్లు పన్ను రూపంలో ఆదాయం వస్తుంది. మరో 2.50 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. కొబ్బరి, పామాయిల్, ఉద్యాన పంటలు కూడా పండిస్తున్నారు. మొత్తంపైన 3.00 లక్షల ఎకరాలకు రూ.350 చొప్పున నీటి తీరువా (భూమి శిస్తు) వసూలు బాధ్యత రెవెన్యూ శాఖపై ఉంది. వరి, ఇతర పంట పొలాల నుంచి ఏటా రూ.10.50 కోట్లు ఆదాయం లభిస్తుంది. గడచిన రెండేళ్లుగా నీటి తీరువా పూర్తిగా విస్మ రించారు. కొన్ని మండలాల్లో కనీసం పట్టించుకోకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఒకేసారి రైతుల నుంచి వసూలు చేయడం కష్టతరం కానుంది. జిల్లాలో రెండేళ్ల నీటి తీరువా రూ. 32 కోట్ల మేర రావాల్సి ఉంది. గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ఎంత వసూలు చేశారనే స్పష్టత లేదు. రెండేళ్ల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేయాలన్న గణాంకాలు బయటకు వస్తున్నాయి. రెవెన్యూ శాఖ దీనిపై దృష్టి సారిస్తే వేసవి పనులకు నిధుల కొరత తీరనుంది.కాల్వల మరమ్మతులకు రూ. 40 కోట్లు పశ్చిమ డెల్టాలో కాలువల మరమ్మతులకు ఈ ఏడాది దాదాపు రూ.40 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాలువలు, డ్రెయిన్లలో పూడికతీత, గుర్రపుడెక్క, కర్రనాచు తొలగింపు, షట్టర్లు, లాకుల మరమ్మతులను చేపట్టనున్నారు. ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేసేందుకు సుముఖంగా ఉంది. వేసవి పనులకు ప్రభుత్వంపై భారం లేకుండా ఉండాలంటే రెవెన్యూశాఖ నీటి తీరువా సకాలంలో వసూలు చేయాలి. ప్రస్తుత ప్రభుత్వం జలవనరుల శాఖకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గోదావరి డెల్టా ఆధునీకీకరణకు రూ. 200 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. నీటి సంఘాలను నియ మించారు. నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ రైతులు చెల్లించే నీటి తీరువాపై రెవెన్యూ శాఖ శ్రద్ధ చూపడం లేద న్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అవకతవకలతో ఆటంకం నీటి తీరువా వసూళ్లపై పర్యవేక్షణ కొరవడడంతో క్షేత్ర స్థాయి సిబ్బంది గతంలో అక్రమాలకు పాల్పడ్డారు. రైతుల నుంచి నీటి తీరువా వసూలు చేసి సొంతానికి వాడుకున్నారనే ఆరోపణలున్నాయి. శిస్తు చెల్లించినట్లు రైతులు పాత రశీదులను చూపుతున్నారు. కానీ అవి రెవెన్యూ ఖాతాలో జమ కాలేదు. మరోవైపు రశీదులు భద్రపరచని రైతులను డిఫాల్టర్ జాబితాలో ఉంచారు. శిస్తు వసూళ్లలో ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. నీటి తీరువా విధానంపై ప్రభుత్వ స్థాయిలో ప్రక్షాళన చేస్తున్నట్టు సమాచారం. డిజిటలైజేషన్‌తో రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అప్పటివరకు రెవెన్యూశాఖ వసూళ్లపై దృష్టి పెట్టాలి. సచివాలయాల్లో వీఆర్వోలు ఉన్నారు. శిస్తు వసూళ్లలో వారి సేవలను వినియోగించుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## వానపాముల ద్వారా పంట ఎరువును తయారు చేసుకోవచ్చు

**వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి**






**బాపట్ల - నవభూమి:** బాపట్ల వ్యవసాయ కళాశాల పంట వ్యర్థాలు, కిచెన్ వ్యర్థాలను నిరుపయోగంగా భావించవలసిన అవసరం లేదని వాటి నుండి వానపాముల ద్వారా పంట ఎరువును తయారు చేసుకోవచ్చని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మృత్తిక శాస్త్ర విభాగం నిర్వహించిన వర్మి కంపోస్ట్ తయారీ పద్ధతిలో మెలకువలు మరియు ప్రయోజనాలు అను అంశంపై కళాశాలలో రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వాడకం వలన భూమికి జరిగే ఉపయోగాలను వివరించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం. లత, డాక్టర్ కే. సుశీల, డాక్టర్ కె. హేమ, కొండుబొట్లపాలెం గ్రామానికి చెందిన 25 మంది ఎస్సీ మరియు ఎస్టి రైతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామికి ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు





**బాపట్ల- నవభూమి :** కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరు నాళ్ళ మహోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సమస్యపై డిప్యూటీ సీఎం పేషీ ప్రత్యేక చర్యలు

**మొగల్తూరు-నవభూమి** చెత్త సమస్య పరిష్కరించి క్లీన్ మొగల్తూరుగా తీర్చిదిద్దడానికి డిప్యూటీ సీఎం పేషీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆక్వా చెరువులు, రహదారి వెంబడి డంప్ చేసిన చెత్తను విశాఖపట్నంలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌కు తరలించనున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యా ణ్ పేషీ అధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో గత నెల 28న గ్రామాభివృద్ధి సభ ఏర్పాటు చేశారు. మొగల్తూరులో ప్రధాన సమస్యలను గ్రామస్థులు పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో నిత్యం సేకరించిన చెత్తాచెదారం ఆక్వా చెరువుల వద్ద, రహదారుల వెంబడి వేస్తున్నారని నల్లంవారితోటకు చెందిన ఆక్వా రైతు కొత్తపల్లి చిరంజీవి అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పేషీ అధికారులు విశాఖపట్నంలోని వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్‌కు చెత్తా, చెదారం తరలించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలనతణుకు పట్టణం నుంచి డంప్ చేసిన చెత్తా చెదారం విశాఖకు తరలిస్తున్నారని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిప్యూ సీఎం పేషీ అధికారులు సూచించడంతో మంగళవారం ఈవోఆర్డీ నవీన్ కిరణ్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు డంప్ చేసిన చెత్తను పరిశీలించారు. మొగల్తూరు జాతీయ రహదారికి ఆనుకుని సుమారు 800 క్యూబిక్ మీటర్ల విస్తీర్ణంలో చెత్త నిల్వ ఉందని గుర్తించారు. తణుకు నుంచి 15 టన్నుల చెత్త విశాఖకు తరలిస్తున్నారని, మొగల్తూరులో చెత్త ఎగుమతికి ప్రతిపాదనలు సిద్ధం చేసి డీసీఎం పేషీకి పంపుతామని ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్ తెలిపారు.

## రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్

**ఏలూరు-నవభూమి :**రిజిస్ట్రేషన్ స్టాంపులశాఖలో ప్రభుత్వం వినూత్న మార్పుల కు శ్రీకారం చుట్టింది. రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చే వారికి సకల సౌకర్యాలు సమకూర్చాలని, ఎటువంటి లోటు రాకూడదని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇంతకుముందే ఆదేశించారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే శాఖల్లో ఒకటైన రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ విభాగంలో ఎక్కడా జాప్యానికి తావులేదని అధికారులకు సున్నిత హెచ్చరికలు జారీ చేశారు. ఈ శాఖలో మార్పులు, చేర్పులకు మరో అడుగు ముందుకేశారు. జిల్లా కేం ద్రాల్లో శుక్రవారం నుంచి ఇక రిజిస్ట్రేషన్లు స్లాట్ బుకింగ్ విధానంలోనే కొనసాగుతాయి. మిగతా సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో అతి త్వరలో అమలు చేస్తారు. స్లాట్ బుకింగ్‌లకు డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (డీక్యూఎంఎస్) పాటి స్తారు. ఇప్పటికే అంచెలంచెలుగా వస్తున్న మార్పులకు అనుగు ణంగా రిజిస్ట్రేషన్ చేసుకునే కక్షిదారులకు కూడా నూతన విధా నంపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ స్లాట్ బుకింగ్ విధానంపై అనేక మందికి పలు సందేహాలు లేకపోలేదు. ఇంతకుముందు మంచి, చెడ్డా ముహూ ర్తాలు చూసుకుని రిజిస్ట్రేషన్లు చేసేవారు. మంచి ముహూర్తం ఉన్న రోజు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అర్ధరాత్రి వరకు పని చేసేవి. కానీ స్లాట్ బుకింగ్ విధానం అనంతరం అటు కక్షిదా రులు, ఇటు రిజిస్ట్రేషన్ సిబ్బందికి కష్టాలు తొలగనున్నాయి.